# ఘనంగా శ్రీరామచంద్ర స్నాతకోత్సవం



వీసీ ద్వారా మాట్లాడుతున్న కేంద్ర మంత్రి డా.హర్షవర్ధన్

వడపళని, న్యూస్‌టుడే: కరోనా టీకా అభివృద్ధికి కేంద్రం అన్ని రకాల సహాయసహకారాలు అందిస్తోందని కేంద్ర మంత్రి డా. హర్షవర్ధన్ అన్నారు. శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చిలో సోమవారం జరిగిన స్నాతకోత్సవంలో వీసీ ద్వారా హర్షవర్ధన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో కరోనా నియంత్రణపై తరచూ సమావేశాలు నిర్వహించారని గుర్తు చేశారు. సంస్థ వ్యవస్థాపకుడు దివంగత ఎస్వీపీ రామస్వామి ఉడయార్ విద్యా సంస్థ అభివృద్ధికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన తదనంతరం కుమారుడు, ఛాన్సలర్ వీఆర్ వెంకటాచలం సంస్థను అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో ఛాన్సలర్ వీఆర్ వెంకటాచలం డిగ్రీలు ప్రదానం చేశారు. ప్రతిభ చాటిన 94 మందికి బంగారు పతకాలు, ధృవపత్రాలను ఉపకులపతి డాక్టర్ పీవీ విజయరాఘవన్ అందించారు. తమ ఆస్పత్రిలో సాధారణ శస్త్ర చికిత్సలతో పాటు 300 పడకలతో కరోనా చికిత్సలు కూడా అందించామని ఉపకులపతి పేర్కొన్నారు. కార్యక్రమంలో డా. ఎస్పీ త్యాగరాజన్, డా. మహేష్ వాకమూడి, డా. జ్యోతి మలర్, రిజిస్ట్రార్ వి. స్వామినాథన్ తదితరులు పాల్గొన్నారు.